**ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను**

* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రిక కు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి ఆర్బి, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను
* కనీస విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

**96665 56646**






సోమవారం, డిసెంబర్ 1, 2025 | పేజీలు : 5





# ఎన్నికల ఖర్చు కత్తి మీద సామె

## పార్టీలకు సవాల్ గా మారిన ఎన్నికలు

**మోర్తాడ్ నవంబర్ 30(ప్రజా జ్యోతి)**

మోర్తాడ్ లో మూడో విడతలో ఎన్నికలు ఉండటంతో ఆర్మూర్ డివిజన్ పరిధిలోని ఎక్కువ గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థులకు ఈ ఎన్నికలు కత్తి మీద



సాములా పరిస్థితి ఏర్పడింది. ఎక్కువ సమయం ఉండటం ప్రచారానికి కలిసి వచ్చే అవకాశం ఉన్నప్పటికీని చేతి చమురు కారిపోతుండటం ఇబ్బందిగా తయారియింది. మేజర్ గ్రామ పంచాయతీలలోని పదవులు ప్రధాన పార్టీలకు ప్రతిష్టగా మారడం కూడ అభ్యర్థుల పాలిట

మిగతా 2 లో..

# జిల్లాలో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

**– జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర**

**కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 30. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు (డిసెంబర్ 1వ తేది నుండి 31 వరకు) జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపినారు.

అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



## పోలీస్ ప్రజావాణిలో ఫిర్యాదులకు

# సత్వర చర్యలు

**పోలీస్ కమిషనర్ శ్రీ పి.సాయి చైతన్య**



**నిజాంబాద్ రూరల్: నవంబర్, 30 (ప్రజా జ్యోతి)**

గత 6 నెలల నుండి నిజామాబాదు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమిషనర్ శ్రీ పి.సాయి చైతన్య పోలీస్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది.

మిగతా 2 లో..

# నేతల్లారా! జర పైలం

- స్వలాభం కొరకు పార్టీల ఫిరాయింపు
- గోడమీది పిల్లుల వ్యవహరిస్తున్న అభ్యర్థులు
- ఇలాంటి వారి తోనే పార్టీల ప్రతిష్టకు భంగం

**భిక్కనూరు, నవంబర్ 30(ప్రజజ్యోతి)**

ప్రస్తుతం జరగనున్న సర్పంచ్ ఎన్నికల దృష్ట్యా అభ్యర్థులు మరియు కార్యకర్తలు గతంలో ఒక పార్టీలో పదవులను అనుభవించి, ఓటమి భయంతో

మిగతా 2 లో..





# ఎన్నికల ఖర్చు కత్తి మీద సామె

(మొదటి పేజీ తరువాయి)

ఖర్చుల భారానికి కారణం అవుతోంది. అధికార కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షం తెరాసతో పాటు బాజపా కూడ ఈ సారి తమ సత్తాను చూపేందుకు సిద్ధం అవుతున్నాయి. పార్టీలకు సర్పంచ్ ఎన్నికలకు సంబంధం లేకపోయినప్పటికిని తమ పార్టీ వారే ఆయా స్థానాల్లో వుండాలనే పట్టు నాయకుల్లో కనిపిస్తుంది. తరువాత జరిగే ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికలతో పాటు ఎమ్మెల్యే ఎన్నికల వరకు కూడ దూర ఆలోచన చేస్తుండటంతో ఆయా పార్టీలు సర్పంచ్ ఎన్నికలను ప్రతిష్టగా తీసుకుంటున్నట్టు పరిస్థితులు స్పష్టం చేస్తున్నాయి. డివిజన్ పరిధిలో బాల్కొండ ఆర్మూర్ నియోజకవర్గాలు వున్నాయి. ప్రస్తుతం ఆర్మూర్ బీజేపీ ప్రాతినిధ్యం కాగ బాల్కొండ తెరాస ఆదినంలో వుంది. బాల్కొండ లో తెరాస కాంగ్రెస్ రెండు పార్టీలు నువ్వా నేనా అన్నట్టు పోటీ పడుతున్నాయి. తరువాత రాబోయే అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల కోసం ఇప్పటినుండే రంగస్థలం సిద్ధం చేయనుకుంటున్నాయి. ఏ అవకాశం వచ్చిన తమ ఆధిపథ్యం చాటుకునేందుకు అన్ని అవకాశాలని సద్వినియోగం చేసుకుంటున్నాయి. ఇలాంటి పరిస్థితులలో సర్పంచ్ ఎన్నికలు రావడం వారికి కలిసి వచ్చిన అవకాశంగానే విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ నియోజకవర్గంలో మేజర్ గ్రామ పంచాయతీల సంఖ్య చాలా ఎక్కువ అనే చెప్పవచ్చు. కొత్త మండలాలు కొత్త గ్రామపంచాయతీలు ఏర్పడ్డ కూడ పాత నియోజకవర్గం లెక్కలే ఇప్పటికి అంచనాలకు హేతువవుతోంది. మోర్తాడ్ ఎర్గట్ల కమ్మరపల్లి భీంగల్ వేల్పూర్ బాల్కొండ గ్రామాల్లో ఆధిపథ్యం వస్తే తమ బలం చాటుకున్నట్లే అన్న దీమా నాయకుల్లో కనిపిస్తుంది. ఇలాంటి పరిస్థితులు సర్పంచ్ అభ్యర్థులకు సవాల్ గా మారుతోంది. గత ఎన్నికలలో ఖర్చు తడిసి మోపేడైన విషయం బహిరంగ రహస్యమే. ఈసారి ఎన్నికల కమీషన్ అభ్యర్థుల ఖర్చుల విషయంలో ప్రత్యేకమైన దృష్టి పెట్టడంతో దానిని తట్టుకుంటూ ప్రచారం చేయడం అభ్యర్థులకు కత్తి మీద సామె. దీనికి తోడు కుల సంఘాలను మచ్చిక చేసుకోవడం యువజన సంఘాలను వెంట పెట్టుకోవడమంటే మాటలు కాదు. నిజానికి గత విడత ఎన్నికలను గమనించిన ఆశవాహులు ఈసారి ఆ స్థాయిలో ఖర్చు లు పెట్టలేమంటూ ఈ పాటికే కొంత వెనుకడుగు వేసినట్టు ప్రచారం జరుగుతోంది.

డిసెంబర్ మూడు నుండి మూడో విడత ఎన్నికలు జరుగనుండటంతో నామినేషన్ రోజే సత్తా చూపిస్తే సగం విజయం సాధించినట్టేననే భావనకు పలువురు అభ్యర్థులు వచ్చినట్టు వినికిడి. ప్రధాన నాయకుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీలని నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు ప్రచారం జరుగుతుంది.

17 న ఎన్నికలు ఉన్నప్పటికీని ఇప్పటి నుండే సదరు అభ్యర్థులు పావులు కదుపుతున్నారు. సంఘాల వారిగా కలిసి మద్దతు కూడగట్టుకుంటున్నారు. మండల కేంద్రాలలో ఈ తతంగం జోరుగా సాగుతోంది. మిగతా గ్రామాల్లోను పరిస్థితులు తక్కువగా ఏమి లేవు. ఇప్పటికే పార్టీలు జోరుగా సాగుతున్నాయి. ఎన్నికల ఖర్చులు నామినేషన్ నుండి ఎన్నికల వరకు లెక్కలోకి వస్తున్న నేపథ్యంలో ఆ భారం కనబడనీయకుండా అంతకు ముందే మచ్చిక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్టు తెలుస్తోంది. అందుకే చాలా గ్రామాలలో విందుల ప్రసహనం జోరుగా సాగుతున్నట్టు కనిపిస్తుంది. తనకే అండగా వుండాలని ఆయా సంఘాలను సదరు అభ్యర్థులు ఇప్పటినుండే ప్రచారం చేసుకుంటున్నట్టు కనిపిస్తుంది.

ఖర్చులు ఇంతే

ఇదిలా వుండగా ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికల ఖర్చులు ఇలా వున్నాయి. 5 వేలకు ఎక్కువగా జనాభ వున్న గ్రామంలో సర్పంచ్ మూడు లక్షలు వార్డు సభ్యుడు 50 వేల రూపాయలు, అంతకు తక్కువగా వున్న గ్రామాల్లో సర్పంచ్ రెండున్నర లక్షలు వార్డు సభ్యులు ముప్పై వేల రూపాయలు మాత్రమే ఖర్చు చేయాలి. ప్రస్తుత పరిస్థితులలో పెరిగిన ధరలు చూస్తే ఈ ఖర్చులు ఒక లెక్కలోకే రాకపోవచ్చని నిపుణులు అంటున్నారు. ఈ లెక్కన ఎన్నికలలో పాల్గొనడం గెలువడం అంటే అభ్యర్థుల జేబులు నిండుగా వుండాల్సిందేననే భావన స్పష్టంగా తెలుస్తుంది. ఏది ఏమైనప్పటికిని మూడు పార్టీలు కూడ సర్పంచ్ ఎన్నికలను ప్రతిష్టగా తీసుకోవడం అభ్యర్థులకు పెద్ద సవాల గానే కనిపిస్తుంది. ఇప్పటికే అనుచర వర్గాలు అభ్యర్థుల వెంట భారీగానే కనిపించడమంటే ఏ మేరకు సన్నాహాలు నడుస్తున్నాయో అంచనా వేయవచ్చు. అధినేతలు కూడ అభ్యర్థుల విషయంలో ఖచ్చితత్వంగా వ్యవహరిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. చాలా మంది ఆశావాహులు కూడ ఈ సారి తమ అదృష్టం పరిశీలించుకునేందుకు సమాయత్తం అవుతున్నారు. తమకు ఏ పార్టీ తో సంబంధం లేదని గ్రామ అభివృద్ధి కి అహర్నిశలు కృషి చేస్తామని ఇప్పటికే ప్రచారం ప్రారంభం చేసేసారు. మొత్తానికి గ్రామాలల్లో ఎన్నికల వేడి రోజురోజుకి రాజుకుంటున్నది

# నేతల్లారా! జర పైలం

(మొదటి పేజీ తరువాయి)

మరో పార్టీలోకి మారడం పట్ల వారికి ప్రజల్లో వారికి ఉన్న నమ్మకాన్ని పోగొట్టుకోవడమే కాకుండా, కొత్త పార్టీలో వారిని ఎవరు విశ్వసించేవారు ఉండరన్న విషయాన్ని వారు మర్చిపోతున్నారు. ఈ విధానం రాజకీయ అనుభవజ్ఞులు, విద్యావేత్తలు కూడా అవలంబించడం చాలా చవక బారు రాజకీయాలు చేస్తున్నట్టుగా కనిపిస్తుంది. ఓటర్లు అన్నీ గమనిస్తూనే ఉన్నారు. ఎప్పుడు ఎవరికి ఎలా బుద్ధి చెప్పాలో అని ఓటు హక్కు అనే ఆయుధంతో తిప్పి కొట్టడానికి సిద్ధంగానే ఉన్నారు.

## పోలీస్ ప్రజావాణిలో ఫిర్యాదులకు సత్వర చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి సోమవార%శీ%

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల యొక్క ఎస్.ఐ మరియు సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరుగుతుంది. అట్టి ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్నివినియోగించుకుంటూ వారి వారి సమస్యలు చట్టప్రకారంపరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు. ప్రధానంగా కుటుంబ, భూ సమస్య, భార్య-భర్త ల, ఇంటి నిర్మాణం తగదాలు మరియు వివిధ ఫిర్యాదు లను ఆరు నెలల్లో మొత్తం 352 ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదు దారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది.

## నామినేషన్ లో మొదటి రోజు ప్రశాంతం




**ధర్పల్లి: నవంబర్ /(ప్రజా జ్యోతి)**

ధర్పల్లి సర్పంచ్, వార్డ్ మెంబర్ల ఎన్నిక కొరకు రెండో విడత ఎన్నికల కార్యక్రమంలో దర్పన్లో మొదటి రోజు నామినేషన్లు సర్పంచ్ గా నలుగురు, వార్డ్ మెంబర్గా నలుగురు, అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు అభ్యర్థుల వెంబడి బలపరిచే వ్యక్తులు ఇద్దరు మాత్రమే అనుమతి ఉండడం ఈరోజు ఆదివారం కాబట్టి ఇంకా ఉత్సాహంగా పాల్గొనలేదు అందరూ రేపు సోమవారం చాలా మంది నామినేషన్లు వేయడానికి వస్తారని అధికారులు అనుకుంటున్నారు

ఈరోజు ధర్పల్లి సర్పంచ్ అభ్యర్థులు చెలిమెల (జెసిబి) శ్రీనివాస్, చాట్ల ప్రణీత్, కరక గంగారెడ్డి, మాదాసు మధు, నామినేషన్లు దాఖలు చేయడం అయినది

వార్డ్ మెంబర్ల కొరకు రెబ్బ శ్రవన్ పదో వార్డ్, పిండ మమత రెండో వార్డ్, ,శిరస్సు రాకేష్ మూడో వార్డు, పాలెం గణేష్, ఏడో వార్డ్ , నామినేషన్లు వేయడం జరిగింది

ఈ రోజు నామినేషన్ల స్వీకరణ రోజు నా ప్రజలందరూ అభ్యర్థులు మాకు సహకరించినందుకు వారికి ధన్యవాదాలు అని పోలీసులు తెలుపుతున్నారు

## 13 మంది సర్పంచ్ అభ్యర్థులుగా,7 వార్డు సభ్యులు నామినేషన్ దాఖలు

**ఇందల్వాయి,నవంబర్ 30, ( ప్రజా జ్యోతి న్యూస్ ):**

ఇందల్వాయి మండల కేంద్రంలోని ఎన్నికల సందడి నెలకొంది మొదటి రోజున పలు గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో నామినేషన్ దాఖాలు చేసారు.

మండల పరిధిలోని పలు గ్రామాలలో మొదటి రోజు గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ మొత్తం 13 మంది సర్పంచ్ అభ్యర్థులు గా 7 వార్డ్ మెంబరు పదవులకు అభ్యర్థులుగా తమ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఉదయం నుండి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద అభ్యర్థుల వారి కుటుంబ సభ్యులు మద్దతుదారులు గ్రామస్తులతో సందడి నెలకొంది. అభ్యర్థులు తమ అనుచరులతో కలిసి కార్యాలయం లో నామినేషన్ పత్రాలు దాఖాలు చేశారు. అధికారుల పర్యవేక్షణలో నామినేషన్లు స్వీకరణ పరిశీలన ప్రక్రియ జరిగింది. పంచాయతీ కార్యదర్శి ఎన్నికల అధికారులు అభ్యర్థి పత్రాలను వరుసగా స్వీకరించి నమోదు చేశారు. నామినేషన్ పత్రాలు పరిశీలన వచ్చే నెల 5-12-2025 నాడు జరుగుతుందని పత్రాలు సరైనవే అని తేలితే అభ్యర్థులు జాబితా తుది జాబితా విడుదల చేయబడుతుందని ఎంపీడీవో అనంతరావు అన్నారు.

## వరి పంట ల పై శాస్త్రవేత్తలచే రైతు శిక్షణ

**ధర్పల్లి:నవంబర్/30 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో కోరమండల్ మన గ్రోమోర్ వారి ఆధ్వర్యంలో ఈ సోమవారం డిసెంబర్ 1 వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు వరి పంట పై శాస్త్రవేత్తలచే రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ నిపుణులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, పంట ఉత్పత్తి పెంపు చిట్కాలు, కీటక మరియు తెగులు నియంత్రణ వంటి అంశాలపై విలువైన సమాచారం అందిస్తారు. కావున రైతు మిత్రులందరూ మన గ్రోమోర్ కేంద్రానికి విచ్చేసి ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ వ్యవసాయానికి మరింత లాభదాయక మార్గాలను తెలుసుకోవాలని కోరుతున్నారు




# దుర్గా వైన్స్ లో చోరీ

### లక్షన్నర రూపాయలు ఎత్తుకెళ్లిన దొంగలు

ఇందల్వాయి నవంబర్ 30( ప్రజాజ్యోతి న్యూస్)

ఇందల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని మండల కేంద్రంలో గల దుర్గా వైన్స్ లో శనివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు వైన్స్ తాళాలు పగలగొట్టి లక్షన్నర రూపాయల సొత్తును దొంగలించారని ఇందల్వాయి ఎస్ ఐ సందీప్ తెలిపారు, ఈ మేరకు ఆయన తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి శనివారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తి వైన్స్ కు వేసిన తాలాన్ని తీసి సులభంగా లోనికి దూరి కౌంటర్లో గల లక్ష 50 వేల రూపాయల నగదును దొంగలించారని వైన్స్ యజమాని ధర్పల్లి ప్రభాకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోవడం జరిగిందన్నారు, అలాగే సుమారు 20 క్వార్టర్ సీసలను సైతం దొంగలించారని ఆయన అన్నారు, ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ సందీప్ తెలిపారు, సీసీ కెమెరాల్లో దొంగల చాయచిత్రాలు రికార్డ్ అయ్యాయని ఎస్ఐ సందీప్ తెలిపారు, సీసీ కెమెరాలు రికార్డులు ఆధారంగా అతి త్వరలో కేసును చేయిస్తామన్నారు, నిందితులను పట్టుకుని కఠినంగా శిక్షిస్తామని ఎస్సై సందీప్ అన్నారు



# మలిదశ ఉద్యమ తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య

## డిసెంబర్ 1 పోలీస్ కిష్టయ్య 16వ వర్ధంతి

## మలిదశ తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య

**డా. పోలం సైదులు ముదిరాజ్**



**రామారెడ్డి నవంబర్ 30 (ప్రజా జ్యోతి)** చరిత్రలో ప్రత్యేక తెలంగాణ మలిదశ ఉద్యమనేది ఒక ప్రత్యేకతను సంతరించుకోవడానికి యావత్ రాష్ట్ర ప్రజానీకం అందులో పాల్గొనడం అన్నది అందరికీ తెలిసిందే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పాలనంతా ఆంధ్రవారిచేతిలో ఉండి అధికారబలంతో ఉద్యమాన్ని నీరుగార్చడానికి చివరిఘట్టం వరకు ఎన్నిప్రయత్నాలు చేశారో అందరికీ సుపరిచితమే. అలాంటి ఈ మలిదశ ఉద్యమం ఇంత ఉధృతం కావడానికి మొదటి అడుగుఅనేది చాలా ప్రాముఖ్యత సంతరించుకుంటుంది. ఒక్కసారి ఆ తొలిఅడుగును స్మరించుకుంటే ఆనాటి ఉద్యమనాయకుడు కేసీఆర్ 2009లో "కెసిఆర్ సచ్చుడో – తెలంగాణ వచ్చుడో" అనే నినాదంతో సిద్దిపేట దీక్షశిబిరానికి వెళ్లిపోతున్న సమయంలో,నాటి పాలకవర్గం తమ అధికారంతో కరీంనగర్ చౌరస్తాలో అరెస్టుచేసి ఖమ్మం తీసుకువెళ్ళుతున్న సమయంలో మొదట హైదరాబాద్ లోని ఎల్బీనగర్ చౌరస్తాలో నవంబర్ 29న శ్రీకాంత్ చారి తన శరీరంపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడగా,అతనిని వైద్యంనిమిత్తం హాస్పిటల్ లో చేర్చగా డిసెంబర్ 3న తుదిశ్వాస విడవడం జరిగింది. కానీ డిసెంబర్ 1న పోలీస్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న ముదిరాజ్ ముద్దుబిడ్డ కిష్టయ్య ముదిరాజ్ సెల్ టవర్ ఎక్కి తన సర్వీస్ రివాల్వర్ తో కాల్చుకుని తన ఆత్మ బలిదానానికి పాల్పడి,మలిదశఉద్యమ తొలి అమరుడై ఉద్యమాన్ని ఉద్రిక్తం కావడానికి కారకులయ్యారన్నది నూటికి నూరుపాళ్ళు నిజమనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా,నేటి కామారెడ్డి జిల్లాలోని అప్పటి బిక్నూర్ మండలం,ప్రస్తుతం రాజంపేట మండలానికి చెందిన శివయ్యపల్లి అనే మారుమూల గ్రామానికి చెందిన కూలినాలి చేసుకునే పుట్టకొక్కుల హనుమయ్య,లక్ష్మమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు నర్సింహులు,కిష్టయ్య మరియు ఒక కుమార్తె భూలక్ష్మి. అందులో చిన్నకుమారుడే మన పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ ఫిబ్రవరి 2,1972న జన్మించాడు. నిరుపేద కుటుంబానికి చెందడంతో ఆర్థికఇబ్బందులతో ఎన్నోసమస్యలు పడుతూరావడం,తన ఎనిమిదవ ఏటనే తనతండ్రి అకాలమరణం చెందడంతో కుటుంబ భారంఅంతా తనతల్లిపై



విద్యాబుద్ధులు నేర్పించడానికి పాఠశాలకు పంపించడం జరిగింది. తన చిన్ననాటి నుండి నవమన్యలం, కుటుంబబాధ్యతలను అర్థంచేసుకుంటూ ఎలాగైనా వాటిని పరిష్కరింపదలిచి కష్టపడుతూనే తన సొంతఊరిలోనే ఏడవతరగతి వరకు పూర్తిచేసి,ఆతర్వాత కామారెడ్డిలో తన గ్రాడ్యుయేషన్ పూర్తిచేశారు. పోటీపరీక్షలో నెగ్గి 1992లో పోలీస్ కానిస్టేబుల్ గా ఉద్యోగం సాధించారు. ఆతర్వాత పద్మావతిని పెళ్లిచేసుకోవడం,రాహుల్,ప్రియాంక అనే ఇద్దరు పుత్రరత్నాలకు జన్మనిచ్చి,ప్రభుత్వ ఉద్యోగంతో తనకున్న మేరలో "చిన్న కుటుంబం – చింతలేని కుటుంబం" అనేలా సంతోషంగా సాగిస్తున్న జీవనప్రయాణంలో ఒక్కసారిగా మలిదశ తెలంగాణ ఉద్యమం ప్రారంభంకావడంతో రాష్ట్రంలో మేధావుల రచనలు,కవులు,కళాకారుల ఆటపాటలు ధూమ్ ధామ్ వంటి కార్యక్రమాలతో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని,దోపిడీలను,చరిత్రను సమాజానికి పరిచయంచేస్తున్న తరుణంలో పోలీస్ కిష్టయ్య ముదిరాజు తన ఉద్యోగనిర్వహణలో భాగంగా తెలంగాణచరిత్రను తక్కువ సమయములో అర్థంచేసుకొని అంతర్మథనంకు గురికావడం జరుగుతూఉండేది. అలాగే ప్రభుత్వ ఆదేశాలనుసారం,అధికారుల సూచనలమేరకు తెలంగాణ ఉద్యమకారులపై లాఠీ ఛార్జ్ చేయడం,అరెస్టులుచేయడం అనేది అతని మనసును కలచివేసేదని తన దగ్గరివారితో పంచుకున్న సందర్భాలెన్నో ఉన్నాయి. తెలంగాణ ప్రత్యేకరాష్ట్రంగా అవతరిస్తే తనలాంటివాళ్లకు ప్రమోషన్లు వస్తాయని,విద్యా,ఉద్యోగవకాశాలు మెండుగా పెరుగుతాయని,రాష్ట్రంలో దరిద్రమంతా వైదొలిగి అభివృద్ధివైపు ప్రయాణిస్తోందని గట్టిగా నమ్మేవాడు. 1992 నుండి 2009 వరకు 17 సంవత్సరాలు ఎంతో నిబద్ధతతో విధినిర్వహణచేస్తూ పలుమార్లు



ఉన్నతాధికారులచేత ప్రశంసలు అందుకోవడం ఒకెత్తయితే, ఈ పీరియడ్ లో 15వ కమాండ్ ఏషియన్ అవార్డులు అందుకోవడమనేది ఆయనక్రమశిక్షణ,విధేయతకు నిదర్శనం అని చెప్పకతప్పదు. ఈ కాలంలో ఆర్మూర్,గాంధారి,సిరికొండ,కామారెడ్డి మరియు మాచారెడ్డి ప్రాంతాలలో విధులు నిర్వహించడం జరిగింది. ఎవరికైనా చావుఅంటేనే భయం,అందులో ఆత్మబలిదానం అంటే ఎంతోధైర్యం కావాలి. ప్రత్యేకంగా ఆర్థికఇబ్బందులతోనో,మానసిక,కారణాలతోనో,ఉద్యోగం రాలేదనో క్షణికావేశంలో నిర్ణయాలుతీసుకొని ఆత్మహత్యలు చేసుకోవడం తరచుగా చూస్తుంటాము. కానీ కృష్ణయ్య ముదిరాజ్ విషయంలో ఉద్యోగం ఉండి,తన కుటుంబాన్ని పోషించుకునే సామర్థ్యంకలిగి,ధైర్యసాహసాలు ఉండికూడా తాను ఆత్మబలిదానం చేసుకున్నాడు అంటే కారణం,తాను అలాచేస్తే ఆంధ్రపాలకుల గుండెల్లో రైళ్లు పరిగెడతాయని,రాజ్యం దిగి,వస్తుందని,తెలంగాణఉద్యమం సైతం ఉద్రిక్తం అవుతుందని,సగటు తెలంగాణవాదిని ఆలోచింపజేస్తుందని తలిచి,ఆత్మబలిదానం చేసుకోవాలని నిర్ణయించుకొని అర్ధరాత్రిసమయంలో తనభార్య పద్మావతికి ఫోన్ లో విషయాన్ని చెప్పగా,ఆమె ఎంత మొరపెట్టుకొని బ్రతిమిలాడిన వినకుండా స్వరాష్ట్రం కోసం సెల్ టవర్ ఎక్కి తన సర్వీస్ రివాల్వర్ చేతబట్టుకుని "జై తెలంగాణ", "జై జై తెలంగాణ" అంటూ నినాదాలు చేస్తూ, సహచరులు,ఆత్మీయులు,భార్యపిల్లలు ఎంత వేడుకున్నా జాలిపడకుండా,ఎవరైనా సెల్ టవర్ ఎక్కడానికి ప్రయత్నిస్తే "కాలుస్తా,నేను కాల్చుకుంటా" అంటూ తెలంగాణకన్నా తనకుటుంబం ముఖ్యంకాదని,స్వరాష్ట్రం కోసం తనప్రాణాలను తృణప్రాయంగా అర్పిస్తున్నానని వెలుగెత్తి చాటుతూ రాత్రి 2.45 గంటల ప్రాంతంలో కాల్చుకోనీ అమరత్వంపొంది,ఉద్యమంలో తొలి అమరుల య్యారనడంలో ఎలాంటి సందేహం అక్కరలేదు.

ప్రత్యేకరాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత ప్రభుత్వపరంగా ఆకుటుంబానికి కొంతమేర మేలు జరిగినప్పటికీ,తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుడు పోలీస్ కృష్ణయ్య ముదిరాజ్ కు దక్కాల్సిన గౌరవం,గుర్తింపు దక్కకపోవడం అనేది విచారకరమని చెప్పకతప్పదు. తెలంగాణరాష్ట్రం ఏర్పడటానికి ఉద్యమం పాత్ర ఎంతఉన్నదో,ఆ ఉద్యమం ఉవ్వెత్తున జరగడానికి ముఖ్యకారణం కిష్టయ్య ఆత్మబలిదానం అనడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు.

ఇలాంటి వ్యక్తులకు చరిత్రలో సుస్థిరస్థానం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైననే ఉంటుంది. గత పదేళ్ళ పాలనగావించిన బి ఆర్ ఎస్ పార్టీ వ్యక్తిగతంగా కుటుంబానికి కొంతమేర మేలుచేసినప్పటికి ఇంకా దక్కాల్సిన గౌరవం దక్కలేదని చెప్పవచ్చు. అందుకే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమైన చొరవ తీసుకోని తెలంగాణఉద్యమ చరిత్రలో భాగంగా,విద్యార్థులకు, భవిష్యత్ తరాలకు ఆయన జీవితచరిత్రను పాఠ్యాంశంగా పొందుపరుస్తూ,హైదరాబాదులోని ట్యాంక్ బండ్ వద్ద మరియు నగరంలోని ప్రధానకూడలిలో కృష్ణయ్య యొక్క విగ్రహాలను ప్రతిష్టిస్తూ ఆయన జయంతి ఫిబ్రవరి 2 మరియు వర్ధంతి డిసెంబర్ 1ను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలి. అలాగే డిసెంబర్ 1ని తెలంగాణ అమరవీరుల దినోత్సవంగా ప్రకటించి,సెలవుదినంగా గుర్తిస్తూ పోలీసులలో ధైర్యసాహసాలు ప్రదర్శించిన వారికి ఆయనపేరిట అవార్డుల ప్రధానోత్సవం జరగేలా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూనుకోవాలని ఆశిద్దాం.

# చిన్న మల్లారెడ్డిలో నామినేషన్ కేంద్రంపై సమగ్ర పరిశీలన

## జనరల్ అబ్జర్వర్ సత్యనారాయణ రెడ్డి పర్యటన

**కామారెడ్డి రూరల్ నవంబర్ 30 ప్రజా జ్యోతి**

కామారెడ్డి జిల్లా ఆదివారంరాబోయే ఎన్నికల నేపథ్యంలో కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి గ్రామంలోని నామినేషన్ కేంద్రాన్ని జనరల్ అబ్జర్వర్ సత్యనారాయణ రెడ్డి ఆదివారం సమగ్రంగా పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియ నిర్బంధం లేకుండా, పారదర్శకంగా సాగేందుకు తీసుకుంటున్న ఏర్పాట్లను ఆయన విపులంగా సమీక్షించారు. కేంద్రానికి చేరుకున్న అబ్జర్వర్‌ను స్థానిక ఎన్నికల అధికారులు ఆతిథ్యంతో స్వాగతించారు. అనంతరం ఆయన కేంద్రంలోని ప్రతి విభాగాన్ని ప్రత్యక్షంగా సందర్శించి సిబ్బందితో మాట్లాడారు. ఎర్పాట్లపై అబ్జర్వర్ సంతృప్తి నామినేషన్ స్వీకరణ కౌంటర్లు, భద్రతా పహారా, సీసీ కెమెరా పర్యవేక్షణ, వీడియో రికార్డింగ్, పోలీసింగ్, ర్యాంపులు, తాగునీటి సదుపాయాలు, మీడియా వసతులు ప్రతి అంశాన్నీ ఆయన శ్రద్ధగా పరిశీలించారు. అధికారులు తమ నివేదికలను వివరించగా, అబ్జర్వర్ కొన్ని సూచనలు చేస్తూ "ప్రతి అభ్యర్థికి సమాన అవకాశాలు కల్పించాలి, ఎలాంటి ఇబ్బందులు లేకుండా నామినేషన్ ప్రక్రియ కొనసాగాలి" అని ఆదేశించారు.

**స్కూటీ పరిశీలన ప్రాధాన్యం**

కేంద్ర పరిసరాల్లో స్కూటీలతో వచ్చే మహిళా ఓటర్లు, అభ్యర్థుల బృందాల కదలికలను గమనిస్తూ ట్రాఫిక్ నిర్వహణపై అబ్జర్వర్ ప్రత్యేక దృష్టి పెట్టారు. స్కూటీ పరిశీలన సందర్భంగా ప్రజలతో మాట్లాడి వారికి ఉన్న సౌకర్యాలపై అభిప్రాయాలు కూడా తెలుసుకున్నారు. స్థానికులు అబ్జర్వర్ పర్యటనతో భద్రతా ఏర్పాట్లు మరింత బలపడతాయని అభిప్రాయపడ్డారు.

**అధికారులకు కీలక సూచనలు**

నామినేషన్ కేంద్రం వద్ద అనవసర గుంపులు లేకుండా నిఘా పెంచాలి

మహిళా అభ్యర్థులు, వికలాంగుల కోసం ప్రత్యేక సదుపాయాలు ఏర్పాటు చేయాలి



మీడియా సమన్వయం కోసం ప్రత్యేక నోడల్ అధికారి నియమించాలి

ట్రాఫిక్, పార్కింగ్ తరహా సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

**పర్యటనతో కేంద్రానికి ఊపు**

అబ్జర్వర్ పర్యటనతో చిన్న మల్లారెడ్డి నామినేషన్ కేంద్రంలో ఎన్నికల ఉత్సాహం మరింత పెరిగింది. అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా వ్యవహరించడం ప్రారంభించారు. గ్రామస్థులు, ప్రజా ప్రతినిధులు అబ్జర్వర్ సూచనలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఎంపీడీవో ఎఫ్ సి బారాని రిటర్నింగ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు



## ముగిసిన నామినేషన్లు

**సదాశివనగర్, నవంబర్ 30 (ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండలంలోని 24 గ్రామాల్లో సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్ ప్రక్రియ శనివారం సాయంత్రంతో ముగిసింది. సర్పంచ్139, వార్డ్ మెంబర్లు 467 నామినేషన్లు వేసినట్లు ఎంపీడీవో సంతోష్ కుమార్ తెలిపారు. చివరి రోజు భారీగా అభ్యర్థులు నామినేషన్ లతో కేంద్రాలు కిక్కిరిశాయి. చివరి నిమిషాల్లో అభ్యర్థులు, వారి అనుచరుల రద్దీతో కేంద్రాలు ఒకింత హడావుడిగా మారాయి. ఎన్నికలపై గ్రామాల్లో ఇప్పుడే ఉత్సాహం పిక్ స్థాయికి చేరకుంది.

రాబోయే రోజుల్లో ప్రచార వేడి గ్రామాల్లో మరింత పెరిగే అవకాశముంది.

## బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

**మాచారెడ్డి నవంబర్ 30. (ప్రజాజ్యోతి)**

మాచారెడ్డి మండలంలోని గజ్యా నాయక్ తాండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరిన సీనియర్ నాయకులు అల్లె బ్రహ్మం తన సతీమణి గజ్యానాయక్ తాండ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అల్లె శాలిని ఆదివారం రోజు ప్రభుత్వ విప్ మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లోకి చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హంజి నాయక్, మాజీ టెంపుల్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ మండల కో ఆప్షన్ అబ్దుల్ ఖాన్, మాజీ ఉపసర్పంచ్ తోకల కిషన్, పార్టీ నాయకులు అజీజ్, భాస్కర్,ఎల్లాగౌడ్ తుమ్మ శ్రీనివాస్,మంగలి అంజయ్య, సోషల్ మీడియా ఇన్చార్జ్ షేక్ ఎజాజ్, తదితరులు పాల్గొన్నారు.



# నామినేషన్ల పరిశీలన ప్రశాంతం

**– ఫైనల్ జాబితా అభ్యర్థులు ఖరారు –ఎంపీడీవో నాగేశ్వరరావు**

**రామారెడ్డి నవంబర్ 30 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలోని పలు గ్రామాలకు సంబంధించి మూడు రోజులపాటు 18 సర్పంచ్ స్థానాలకు,166 వార్డ్ సభ్యుల స్థానాలకు మండలంలో ఆరు పోలింగ్ కేంద్రాల ద్వారా అర్ధరాత్రి వరకు నామినేషన్ ప్రక్రియ కొనసాగింది. మండలంలోని 18 గ్రామ పంచాయతీలకు 135 నామినేషన్లు అందాయని, అలాగే 166 వార్డ్ సభ్యులకు గాను 440 నామినేషన్లు వచ్చాయని ఎంపీడీవో నాగేశ్వరరావు తెలిపారు,ఆదివారం మధ్యాహ్నం మూడు గంటల వరకు నామినేషన్స్ పరిశీలించి స్క్రూటీని తర్వాత తుది జాబితాను నోటీస్ బోర్డ్ పై ప్రదర్శించారు, వార్డు సభ్యులు 422, సర్పంచ్ స్థానాలకు103, పరిశీలన తర్వాత నోటీస్ బోర్డ్ పై ప్రదర్శించారు. 3 న బుధవారం రోజు మూడు గంటల వరకు విత్ డ్రాకు అవకాశం ఉంటుందన్నారు. తదుపరి గుర్తులు కేటాయిస్తారు, 5వేల జనాభా కంటే ఎక్కువగా ఉన్న సర్పంచ్ స్థానాలకు





పోటీ చేసే అభ్యర్థులు, 2,50,000/– వరకు ఖర్చు చేయాలన్నారు. 5000 జనాభా కంటే తక్కువగా ఉన్న పంచాయతీలకు సర్పంచి అభ్యర్థి 1,50,000/– లోపు ఖర్చు పెట్టాలన్నారు. అలాగే అలాగే 5000 వెలకంటే ఎక్కువ జనాభా ఉన్న గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు పోటీ చేసే అభ్యరులు 50 వేలకు ఖర్చు మించ రాదన్నారు. 5 వేల కంటే తక్కువగా ఉన్న గ్రామపంచాయతీలకు వార్డు సభ్యునికి పోటీ చేసే అభ్యర్థులు 30 వేలకు ఖర్చులు మించరాదు అన్నారు, ఈ విషయాన్ని ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు పాటించాలని ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకునే విధంగా సహకరించాలని అన్నారు.

# 5 గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు ఏకగ్రీవ ఎన్నిక.



**మాచారెడ్డి నవంబర్ 30. (ప్రజాజ్యోతి)**

ప్రతిపక్షాలకు అభ్యర్థులు కరువు, ప్రతిపక్షాల పార్టీల నుండి పోటీ చేయాలంటే జంకుతున్న అభ్యర్థులు. కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ 5 గ్రామ పంచాయతిలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ప్రతి గ్రామ పంచాయతీ లో ఏకైక నామినేషన్ వచ్చినందున వారి గెలుపు ఖాయం కావటంతో వారిని సన్మానించటం జరిగింది.

**ఏకగ్రీవం కానునా గ్రామ పంచాయతీ లు**

1. మాచారెడ్డి మండలం వెనుక తండా కేలోతుపద్మ స్వామి
2. ఎల్లంపేట గ్రామం మారు పాక అంజమ్మ లక్ష్మీ రాజ్యం
3. అంకిరెడ్డిపల్లి తాండ బానోతు శ్రీరామ్ తండ్రి, కిష్టయ్య
4. బోడగుట్ట తండా,మాలోత్ సంతోష్ తండ్రి, గంగ్య
5. బీబీపేట్ మండలం శివారు రాంరెడ్డి పల్లి ధరణి లక్ష్మి శ్రీనివాస్

తెలంగాణ రాష్ట్రంలో సర్పంచ్ పదవులను ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్‌లకు ప్రభుత్వం ప్రోత్సాహకాలను (రూ. పది లక్షలు) అందించే అవకాశం ఉంది.

మరియు ఎంపీ నిధుల నుండి మరియు కాంగ్రెస్ పార్టీ ఎస్ డి ఎఫ్, నా నీధుల నుండి అదనంగా పది లక్షల రూపాయలు అందిస్తాము.

కామారెడ్డి నియోజకవర్గం 80శాతం స్థానాలను కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎన్నికవుతారు. కాంగ్రెస్ చేసిన అభివృద్ధి





మా అభ్యర్థుల గెలుపుకు పునాది. రాష్ట్రంలో మహిళా సంఘాలకు రూ. 304 కోట్ల వడ్డీలేని రుణాలు ప్రభుత్వం అందజేస్తుంది. కామారెడ్డి నియోజకవర్గానికి సంబంధించి రూ. 3కోట్ల 25 లక్షలు నియోజకవర్గానికి సంబంధించి చెక్కులను అందజేశాము. ఈరోజు రోజు రాష్ట్రవ్యాప్తంగా వడ్డీ లేని రుణాలను మూడో విడత అందిస్తున్నాం. మహిళలకు నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు అందిస్తున్నాం. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. ప్రతి కుటుంబానికి సన్న బియ్యం మరియు 500 కే గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తున్నాం అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించింది.

మహిళలకు పెట్రోల్ బంకులు కేటాయిస్తున్నాం. అన్నారు

## గాంధారిలో ఫోటోగ్రఫీ వర్క్‌షాప్ విజయవంతం





**గాంధారి నవంబర్ 30(ప్రజాజ్యోతి)**

గాంధారి పరిసర గ్రామాలు గత మూడు రోజులుగా సృజనాత్మకతకు వేదికగా నిలిచాయి. ప్రముఖ సంస్థ “నేను సైతం ఛాయాచిత్ర ఫౌండేషన్” ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోటోగ్రఫీ వర్క్ షాప్ విజయవంతంగా ముగిసింది. ఇందులో పలు రాష్ట్రాల నుండి వచ్చిన అనేక మంది ఛాయాచిత్రకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. వర్క్ షాప్ లో భాగంగా గాంధారి పరిసరాల్లో నివసించే కాయత్ లంబాడీ %–% లాభానా గిరిజనుల సంప్రదాయాలు, సంస్కృతి, జీవన విధానాన్ని ప్రపంచానికి పరిచయం చేసే లక్ష్యంతో ఛాయాచిత్రకారులు అనేక అరుదైన దృశ్యాలను చిత్రీకరించారు. గిరిజనుల ప్రత్యేక జీవనశైలి, వారి సంప్రదాయ వేషభూషలు, కళారూపాలను ఫోటోగ్రఫీ ద్వారా అందంగా ప్రతిబింబింపజేశారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా పాల్గొన్న ప్రతి చిత్రకారునిని జ్ఞాపికతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆర్.కే. చారి, ఫోటోగ్రఫీ అధ్యాపకులు గొల్లపెల్లి సిద్దార్థ, శ్రీనివాస్ మండల్లోజు, కత్రోజు యాదగిరి, గాంధారి ఫోటోగ్రాఫర్ సురేష్, శ్రీరామ్, రాము, సాయి, హనుక్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డిని కలిసిన దోమకొండ అభ్యర్థులు

**దోమకొండ నవంబర్ 30 (ప్రజా జ్యోతి)**

దోమకొండ పట్టణంలో బిజెపి పార్టీ బలపరిచిన సర్పంచి అభ్యర్థి మరియు వార్డ్ సభ్యులగా పోటీ చేసే సభ్యులందరూ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డిని కలవడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కుంట లక్ష్మారెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు మద్దూరి భూపాల్ రెడ్డి, బీజేవై మండల అధ్యక్షుడు కంది మనోజ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యుడు రవీందర్ రెడ్డి, రాజేష్, కార్యకర్తలందరూ పాల్గొనడం జరిగినది



## గాంధారిలో నామినేషన్ కేంద్రాల పరిశీలన

**గాంధారి నవంబర్ 30(ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన స్థానిక ఎన్నికల నామినేషన్ కేంద్రాలను ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసరావు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాట్లపై అధికారులు ఇచ్చిన వివరాలను ఆయన సమీక్షించారు. ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ, నామినేషన్ కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని సూచించారు. అభ్యర్థులు, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాలలో పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి గందరగోళం జరుగకుండా చర్యలు తీసుకున్నట్టు, ఇప్పటికే కేంద్రాల వద్ద అదనపు పోలీసు సిబ్బందిని మోహరించినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సదశివానగర్ సి. ఐ సంతోష్ కుమార్, గాంధారి ఎస్సై ఆంజనేయులు, స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.





# గ్రామాల నుండే రాష్ట్ర అభివృద్ధికి బాటలు

- గ్రామాల్లో సర్పంచులు వార్డు మెంబర్లు అభివృద్ధి దిశగా పనిచేయాలి
- అవినీతిరహిత సమాజానికై కృషి చేయాలి
- కుంటుబడిన గ్రామ అభివృద్ధిని సర్పంచులు పునర్నిర్మాణం చేయాలి

**భిక్కనూరు, నవంబర్ 30 (ప్రజాజ్యోతి)**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రెండు సంవత్సరాలుగా గ్రామాల్లో సర్పంచులు లేకపోవడంతో, గ్రామ అభివృద్ధి మరియు ప్రగతి కుంటుబడిపోవడంతో, ప్రస్తుతం జరగనున్న ఎన్నికలతో అయినా గ్రామాల దశ దిశ మారేనా?అని కామారెడ్డి జిల్లా, భిక్కనూరు మండలం, జంగంపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ ఎంబిసి రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ గోత్రాల శివశంకర్ అన్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజకీయాలకు అనుభవంతో పనిలేదని, విద్యావేత్తలైన యువకులు ముందుకు వచ్చి పల్లెల ప్రగతికి పట్టం కడితే, దేశ అభివృద్ధికి బాటలు వేసినట్లేనని ఆయన సూచించారు. గెలుపు ఎవరిని వరించినా అది వారి విజయం కాదు,కేవలం ప్రజా విజయం మాత్రమే అని గుర్తించి, ప్రజాస్వామ్యంలో బాధ్యతగల నాయకుడిగా అహర్నిశలు కృషిచేసి గ్రామ అభివృద్ధికి బాటలు వేస్తే, దేశ అభివృద్ధికి గ్రామ రాజకీయాలే మూలం అన్న విషయం మరువకూడదు. పార్టీల ను బలోపేతం చేయడం కోసం కాకుండా, ప్రజా శ్రేయస్సుకై యువత నడుం బిగించి గ్రామ రాజకీయాలను కొత్త పుంతలు తొక్కించాలన్నారు.



# నాగిరెడ్డిపేట్ మండలంలో మొదటి రోజు 14 నామినేషన్లు

**-ఎంపీడీఓ లలితా కుమారి**




**నాగిరెడ్డిపేట్,నవంబర్30(ప్రజాజ్యోతి):**

గ్రామపంచాయతీ ఎన్నికల రెండవ విడతలో భాగంగా నాగిరెడ్డిపేట్ మండలంలో సర్పంచ్ ,వార్డు సభ్యుల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. మొదటి రోజు నామినేషన్ల స్వీకరణలో భాగంగా ఏర్పాటుచేసిన నామినేషన్ కేంద్రాలలో మండలంలోని 27 గ్రామపంచాయతీలకు గాను ఆదివారం సర్పంచ్ పదవులకు 14 నామినేషన్లు దాఖలు అయ్యాయని ఎంపీడీవో లలితా కుమారి తెలిపారు. సర్పంచ్ స్థానాల కోసం అక్కంపల్లి-1, ధర్మారెడ్డి-1, బొల్లారం-1, చినూర్-3, గోలిలింగాల-2,జలాల్ పూర్-1,లింగంపల్లి కలాన్-1,మాసాన్ పల్లి-1,తాండూర్-1,మెట్లకుంట తండా-1. పోచారం-1, నామినేషన్లు దాఖలయ్యాయని,వార్డు మెంబర్ లకు 14 నామినేషన్లు దాఖలయ్యాయని ఎంపీడీఓ తెలిపారు.

# నేటి నుండి మూడు రోజులు సిద్దాపూర్ తాండలో శ్రీ శ్రీ శ్రీ పంచాయతన సహిత దుర్గాదేవి ఆలయ ప్రథమ వార్షికోత్సవ మహోత్సవం ప్రారంభం

**గాంధారి, నవంబర్ 30 (ప్రజాజ్యోతి)**

సిద్దాపూర్ తాండలో శ్రీ శ్రీ శ్రీ శివ పంచాయతన సాహిత దుర్గాదేవి ఆలయ ప్రథమ వార్షికోత్సవ మహోత్సవం నేటి నుండి మూడు రోజుల పాటు వైభవంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వివరాలు తెలియజేస్తూ ప్రత్యేక పూజలు, హోమాలు, అలంకరణలు, భక్తి కార్యక్రమాలు, అన్నదానాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, కార్యక్రమానికి బీజేపీ నాయకులు పైడి ఎల్లారెడ్డిను ప్రత్యేక అతిథిగా ఆహ్వానించినట్లు వెల్లడించారు. అలాగే మహోత్సవాలకు ముఖ్య అతిథులుగా లింబాజి మహారాజ్, బాలయోగి కృష్ణ మహారాజ్, మంగల్ చంద్ మహారాజ్, రామ్ సింగ్ మహారాజ్, సూరజ్ మహారాజ్, దారియావ్ సింగ్ మహారాజ్, మోతిలాల్ మహారాజ్, పరశురామ్ మహారాజ్ హాజరు కాబోతున్నారని సరిచంద్ మహారాజ్ తెలిపారు. మూడు రోజుల కార్యక్రమాల్లో పాల్గొనే భక్తుల కోసం ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. నీటి సౌకర్యం, , లైటింగ్, పార్కింగ్, అన్నదాన కార్యక్రమాలకు కావలసిన ఏర్పాట్లు సహా సేవా దళాలను నియమించినట్లు తెలిపారు. భక్తులు ఎటువంటి అసౌకర్యం లేకుండా దేవీ దర్శనాలు పొందేందుకు తగిన చర్యలు తీసుకున్నామని కమిటీ పేర్కొంది. శివ పంచాయతన సాహిత దుర్గాదేవి మహోత్సవం గ్రామానికి ఆధ్యాత్మిక వాతావరణాన్ని తీసుకువస్తుందని,



అన్ని తాండాల నాయకులు, కారోబార్లు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై బోలే నాథ్ మరియు దుర్గాదేవి ఆశీర్వాదాలు పొందాలని ఆలయ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ మూడు రోజుల మహోత్సవం సిద్దాపూర్ తాండలో అత్యంత విశిష్టంగా, భక్తిశ్రద్ధల నడుమ నిర్వహించబడనుంది.

# ఆర్థిక సహాయం అందజేత



**రామారెడ్డి నవంబర్ 30 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలో అనారోగ్యం తో మరణించిన అబ్బ స్వామి కుటుంబానికి అంత్యక్రియల ఖర్చుల కొరకు గ్రామానికి చెందిన యువ నాయకుడు బండి ప్రవీణ్ స్వయంగా బాధిత కుటుంబానికి 5000/- ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.

# కుటుంబ కలహాలు...ఉరేసుకుని వివాహిత ఆత్మహత్య

**నాగిరెడ్డిపేట్,నవంబర్30(ప్రజాజ్యోతి):**

కుటుంబ కలహాలతో మనస్థాపం చెంది ఉరేసుకొని ఓ వివాహిత ఆత్మ హత్య చేసుకున్న సంఘటన ఆదివారం నాగిరెడ్డిపేట్ మండలంలోని ధర్మారెడ్డి గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం ధర్మారెడ్డి గ్రామానికి చెందిన కమ్మరి వినోద్‌కు గాంధారికి చెందిన చౌహన్ లక్ష్మీ(26)తో ఏడేళ్ల క్రితం వివాహం జరిగింది. ఈ దంపతులకు ముగ్గురు సంతానం కలదు. మూడేళ్ల క్రితం వినోద్ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బీమా డబ్బు,ఆస్తి విషయంలో భర్త తరఫు బంధువులతో లక్ష్మికి గత కొంత కాలంగా గొడవలు జరుతున్నాయని,దీంతో ఆమె తన పుట్టింట్లోనే ఉంటుంది. ఇటీవలే ఇరు కుటుంబాల మధ్య పెద్దల సమక్షంలో రాజీ కుదిరింది. దీంతో సోమవారం ధర్మారెడ్డిలోని తన అత్తింటికి వచ్చింది. మరోసారి అత్తింటివారికి,లక్ష్మికి ఆస్తి,బీమా డబ్బు విషయంలో గొడవ జరిగిందని,దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన లక్ష్మీ ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిందని,నా కూతురి ఆత్మహత్యపై భర్త కుటుంబ సభ్యులైన 8మందిపై అనుమానం ఉందని తల్లి శాంతాబాయి ఫిర్యాదులో పేర్కొన్నారు. సమాచారం అందుకున్న సీఐ రాజారెడ్డి ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం ఎల్లారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

**అభ్యర్థి దోకి లచ్చయ్య**

**రామారెడ్డి నవంబర్ 28 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండలం ఈసన్నపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి యువకుడు దోకి లచ్చయ్య తను మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా ఒకసారి అవకాశం ఇవ్వండి నన్ను గెలిపించండి అన్ని విధాలుగా గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటాను రాజకీయంగా, ఆర్థికంగా, సమాజ సేవకు, ముందుండే వ్యక్తిగా సేవ చేయడానికి ఈ యొక్క అవకాశాన్ని నిస్వార్థంగా ఇసన్నపల్లి గ్రామ ప్రజలకు అక్కలకు అన్నలకు తమ్ముళ్లకు చెల్లెళ్లకు ముఖ్యంగా యువతకు అన్ని రకాలుగా అందుబాటులో ఉండి గ్రామ అభివృద్ధికి అహర్నిశలు రాత్రి పగలు తేడా లేకుండా కృషి చేస్తానని అన్నారు. ఒక్కసారి ఆలోచించండి ఒక్క సారి అవకాశం



ఇవ్వండి. ఆదరించండి అభివృద్ధి చేసి చూపెడతా ఆశతో ఉన్న వాడికి అధికారం ఇస్తే దోచుకుంటాడు దయచేసి ఒక్క అవకాశం ఇచ్చి మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను ఆశీర్వదించ వలసిందిగా కోరారు. ఆశయంతో ఉన్నవాడికి అధికారమిస్తే అభివృద్ధి చూపెడతను అని అన్నారు.

# ఘనంగా సంతాన నాగమ్మ ఆలయ వార్షికోత్సవం.

బోధన్ నవంబర్ 30(ప్రజాజ్యోతి)

బోధన్ పట్టణంలోని ఏకచక్ర నగర్ కాలనీలో సంతాన నాగమ్మ ఆలయ 16వ వార్షికోత్సవాన్ని ఆదివారం భక్తి శ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించామని ఆలయ నిర్వాహకులు అశోక్ రెడ్డి తెలిపారు. ఆలయానికి భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతి సంవత్సరం ఆలయ వార్షికోత్సవాన్ని భక్తి భావంతో నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రవి, నారాయణ, గంగాధర్, సాయిరెడ్డి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బండమీది మల్లన్న స్వామి వారి బోనాలు



**రామారెడ్డి నవంబర్ 30 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలోని బండమీది మల్లన్న బోనాలను ఘనంగా బండి వంశస్థులు సట్టి తీర్థం సందర్భంగా ఆనవాయితీగా ప్రతి సంవత్సరం బండి వంశస్థుల ఇంటి విలవేల్పు స్వామివారిని కొలుస్తారు. బోనాలను ప్రధాన వీధుల గుండా స్వామి వారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో బండి వంశస్థులు బండి అంజయ్య, బండి బాలరాజు, బండి లింబాద్రి, బండి బుచ్చయ్య, బండి సత్యం, బండి సంతోష్ బండి భూమయ్య, బండి ప్రవీణ్, బండి భాస్కర్, బండి రాజశేఖర్, మరియు భక్తులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారికి ఘనంగా మొక్కులు చెల్లించుకున్నారు.




# ఎల్లమ్మ కుంట గ్రామ బిఆర్ఎస్ బిజెపి నేతలు కాంగ్రెస్ లో భారీ చేరికలు

**నిజామాబాద్ రూరల్: నవంబర్, 30 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ రూరల్ మండలం ఎల్లమ్మ కుంట గ్రామంలో రాజకీయ వేడి పెరిగింది. బిఆర్ఎస్, బిజెపి కీలక నాయకులు సహా 50 మంది ఒక్కసారిగా కాంగ్రెస్ పార్టీలో చేరి గ్రామ రాజకీయాల్లో మార్పు తెచ్చారు. నిజామాబాద్ రూరల్ క్యాంప్ కార్యాలయంలో ఆదివారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి కండువా కప్పి వారిని ఘనంగా పార్టీలోకి ఆహ్వానించారు. రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ "కాంగ్రెస్ పేదల పార్టీ. అందిస్తున్న సంక్షేమ పథకాలతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, నాయకులు మా వైపుఆకర్షితులవుతున్నారు" అని అన్నారు. ఎస్టిలకు అన్ని సౌకర్యాలు, రిజర్వేషన్లు కల్పించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత రేషన్ కార్డు, ఉచిత సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, మహిళలకు వడ్డీ లేని రుణాలు, రైతు బీమా, రుణమాఫీ, రైతు భరోసా వంటి పథకాలే కాంగ్రెస్ బలోపేతానికి కారణమని పేర్కొన్నారు.

గత ప్రభుత్వాలు కమిషన్ల రాజకీయాలు చేసి ప్రజలకు న్యాయం చేయలేదని విమర్శించిన ఎమ్మెల్యే, రాబోయే ఎల్లమ్మ కుంట సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి సమక్షంలో, మాజీ



ఎంపీపీ యాదగిరి నేతృత్వంలో మాజీ ఉప సర్పంచ్ రమేష్ నాయక్ , నందియా , బలిగం లక్ష్మణ్, లింగం, శ్రీను, మోహన్ , రెడ్డి వసంతరావు తదితరులు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి మోహన్, డాన్ శీను, రవీందర్ దేవిదాస్ సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు చేసిన లోకాని గంగామణి

## గ్రామ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తాను.

**ఇందల్వాయి, నవంబర్ 30, ( ప్రజా జ్యోతి న్యూస్):**

ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామానికి చెందిన. లోకని గంగమణి %ఖ/శీ% ఎల్ గంగారాం నేడు నామినేషన్ దాఖలు చేశారు. పంచాయతీ కార్యాలయం నామినేషన్ సమర్పించిన సమయంలో కుటుంబ సభ్యులు బంధువులు గ్రామ ప్రముఖులు మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొని ఆమెకు మద్దతు తెలిపారు. నామినేషన్ అనంతరం ఆమె మాట్లాడారు గ్రామంలో ఉన్న సమస్యలను తెలుసుకొని ప్రజలతో కలిసి పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్య రహదారి సి సి డ్రైనేజి వ్యవస్థను పటిష్టం చేస్తూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని ఆమె అన్నారు. నాపై నమ్మకం ఉంచి భారీ మెజారిటీతో గెలిపిస్తారని ఆశిస్తున్నాను. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ గంగామణి %ఖ/శీ%, ఎల్. గంగారాం సేవా భావం కలిగిన వ్యక్తి అని గ్రామానికి మంచి నాయకుడిగా ఉంటారని ప్రజలు పేర్కొన్నారు. ఈ నామినేషన్తో గ్రామలో ఎన్నికల వేడి మరింత పెరిగిందని అని గ్రామస్తులు పేర్కొన్నారు. మరి కొంతమంది అభ్యర్థులు కూడా పోటికి దిగే అవకాశం ఉన్నందున ప్రజల్లో ఆసక్తి పెరుగుతుందని గ్రామంలో ఎవరు అభివృద్ధికి చేస్తారో వారికే ప్రజలు పట్టం కట్టాలన్నారు అన్నారు. మొదటి రోజు సర్పంచ్ అభ్యర్థి గా లోకని గంగమని నామినేషన్ దాఖలు చేయడంతో గ్రామ రాజకీయాలకు కొత్త ఉత్తేజాన్ని తీసుకొచ్చిందని ప్రజలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజాసేవే ధ్యేయంగా పనిచేస్తానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా కె నాగేష్ రెడ్డి నేడు పదవి బాధ్యతలు



**నిజామాబాద్ రూరల్: నవంబర్, 30 (ప్రజా జ్యోతి)**


నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని కే. నాగేష్ రెడ్డి నేడు అధికారికంగా చేపట్టనున్నారు. ఈ బాధ్యతల స్వీకార కార్యక్రమం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. సిరికొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాకారం రవి ఈ సందర్భంగా మండలంలోని అన్ని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులను ఉద్దేశించి పిలుపునిస్తూ ం "నిజామాబాద్ లక్ష్మీ కళ్యాణ మండపంలో ఉదయం 10 గంటలకు జరిగే పదవి బాధ్యతల స్వీకార కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ తప్పకుండా హాజరు కావాలి" అని కోరారు. కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహానికి నాంది పలికే ఈ కార్యక్రమానికి భారీగా హాజరు కావాలని బాకారం రవి ప్రత్యేకంగా సూచించారు. కొత్త జిల్లా అధ్యక్షుడి నేతృత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందన్న నమ్మకాన్ని నేతలు వ్యక్తం చేస్తున్నారు.

# గుర్జల్ తాండ శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి భారీ విరాళం

**గాంధారి, నవంబర్ 30 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని గుర్జాల్ తాండ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి గ్రామస్థులు ఉదారంగా విరాళాలు అందించారు. ఆదివారం జరిగిన కార్యక్రమంలో బిడల తలొక రూ. 51,000/-, బిడల గాజీరాం రూ. 51,000/-లను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. శ్రీ ఆంజనేయ స్వామి ఆశీస్సులతో గ్రామ అభివృద్ధి జరగాలని కోరుకుంటూ, గుర్జాల్ తాండ గ్రామ ప్రజల తరఫున గోతి మంగళ్చంద్ రూ. 55,000/-, తీత్రియ ప్రకాష్ రూ. 25,000/- విరాళం ప్రకటించారు. ఆలయ నిర్మాణ పనులు వేగవంతం కావడంలో ఈ విరాళాలు కీలకంగా ఉండనున్నాయని కమిటీ సభ్యులు తెలిపారు.







# ప్రజల సమస్యలే నా సమస్యలు

## అభ్యర్థి ల్యాగల మైపాల్



**రామారెడ్డి నవంబర్ 30 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న లేగల మైపాల్ తను సర్పంచ్ అని గెలిపిస్తే అహర్నిశలు ప్రజలకు అందుబాటులో ఉండిప్రజల కష్టాలే నా కష్టాలు ప్రజలే నా కుటుంబం సమాజమే దేవాలయం ప్రజలే నా దేవుళ్ళు అని నమ్మే వ్యక్తిని సామాన్య ప్రజల సమస్యలను పరిష్కారం చేయడానికి కృషి చేసి వారికీ న్యాయం చేయడం నా అదృష్టంగా భావించే వ్యక్తిని కాబట్టి దయచేసి గ్రామ పెద్దలు ప్రజలు ముఖ్యంగా యువత రామారెడ్డి గ్రామానికి సేవ చేయడానికి పుట్టిన ఊరు రుణం తీర్చుకోవడానికి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. సర్పంచ్ అనేది ఒక్క పదవి ఒక్క బాధ్యత పనిచేయడానికి ఇచ్చే అవకాశం మాత్రమే ప్రజలందరూ ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# ప్రజాసేవకై బరిలోకి స్వతంత్ర అభ్యర్థి

- గంగల శ్యామల రాజేందర్ ముదిరాజ్
- గ్రామ అభివృద్ధి దేయంగా సర్పంచ్ బరిలోకి
- చీలికల వల్లే గెలుపు పై ధీమాతో స్వతంత్ర పోరు



**భిక్కనూరు, నవంబర్ 30 (ప్రజాజ్యోతి)**

భిక్కనూరు పట్టణ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా సర్పంచ్ అభ్యర్థులుగా పలు ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు పట్టణానికి చెందిన గంగల శ్యామల రాజేందర్ ముదిరాజ్ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా శ్యామల మాట్లాడుతూ... అభివృద్ధి లక్ష్యంగా మోడల్ మేనిఫెస్టో తో ప్రజల్లోకి వస్తున్నాం అన్నారు. పట్టణ అభివృద్ధి ధ్యేయంగా బరిలోకి దిగినట్టుగా ఆమె తెలిపారు. పార్టీలకతీతంగా ప్రజలకు సేవను అందించడంలో ఉండే ఆనందాన్ని తాము ఎప్పుడో ఆస్వాదించామని, తమ కుటుంబంలో ఒకరైన గంగల రవీందర్ ముదిరాజ్ ఆర్. టి. ఐ జిల్లా ప్రతినిధి గా మండల ప్రజలకు చేసిన సేవలు ఎవరు మర్చిపోలేదని, వారి అండతో, ఆశీర్వాదంతో విజయం సాధిస్తాం అని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

# మున్నూరు కాపు సంఘ సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరిక



**కమ్మర్ పల్లి నవంబర్ 30, ప్రజా జ్యోతి.**

కమ్మర్ పల్లి మండల కేంద్రానికి చెందిన మున్నూర్ కాపు సంఘ సభ్యులు దాదాపు 50 మంది ఈరోజు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ముత్యాల సునీల్ కుమార్ నాయకత్వంలో ప్రజాపాలనలో భాగస్వామ్యం కావడానికి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ ముత్యాల సునీల్ కుమార్ గారు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.

కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంకేట రవి, మార్కెట్ కమిటి చైర్మన్ పాలేపు నర్సయ్య, వైస్ చైర్మన్ బుచన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సిరికొండ మండలంలో నామినేషన్ల దుమారం

నిజామాబాద్ రూరల్: నవంబర్, 30 (ప్రజా జ్యోతి)
సిరికొండ మండలంలో పంచాయతీ ఎన్నికల సందడి మరింత జోరందుకుంది. ఆదివారం గ్రామాల వారీగా అభ్యర్థులు భారీ మొత్తంలో నామినేషన్లు దాఖలు చేయడంతో మండలవ్యాప్తంగా రాజకీయ?ం మరింత పెరిగింది. సర్పంచ్, వార్డ్ మెంబర్ పదవుల కోసం అభ్యర్థుల మధ్య అసలైన పోటీ మొదలైనట్లు కనిపిస్తోంది.

ఎంపీడీవో కే. మనోహర్ రెడ్డి వెల్లడించిన వివరాల ప్రకారం

సర్పంచ్ పదవి: 16 నామినేషన్లు
వార్డ్ మెంబర్ పదవి: 17 నామినేషన్లు
గ్రామాల వారీగా నామినేషన్ల వివరాలు
పెద్ద వాల్గోట్
సర్పంచ్: 1వార్డ్ మెంబర్: 1
తూంపల్లి సర్పంచ్: 5
వార్డ్ మెంబర్: 3
న్యావనంది సర్పంచ్: 3
వార్డ్ మెంబర్: 6
గడ్కోలు సర్పంచ్: 1
వార్డ్ మెంబర్: 2
సర్పంచ్ తాండ
సర్పంచ్: 1 రావట్ల
సర్పంచ్: 1 పోతునూర్
సర్పంచ్: 1 చిన్న వాల్గోట్ సర్పంచ్: 2వార్డ్ మెంబర్: 4 పందిమడుగు సర్పంచ్: 1. కొండాపూర్ వార్డ్ మెంబర్: 1

రాజకీయ వాతావరణం రసవత్తరం
మండలంలోని ప్రతి గ్రామంలో పోటీ మరింత హాట్‌గా మారింది. ముఖ్యంగా తూంపల్లి, న్యావనంది, చిన్న వాల్గోట్ గ్రామాల్లో నామినేషన్ల సంఖ్య అధికంగా రావటం అక్కడ గట్టి పోటీని సూచిస్తోంది. గ్రామాల్లో అభ్యర్థుల ప్రచారం, మద్దతు కదలికలు, వర్గపోరాటాలు చురుగ్గా సాగుతున్నాయి. గ్రామాల అభివృద్ధి, మౌలిక సౌకర్యాలు, స్థానిక సమస్యల పరిష్కారమే ఈ ఎన్నికల ప్రధాన అజెండాగా కనిపిస్తుంది.



# చిన్న వాల్గోట్‌లో రాజకీయ కదలికలు వేగం




నిజామాబాద్ రూరల్: నవంబర్, 30 (ప్రజా జ్యోతి)
సిరికొండ మండలం చిన్న వాల్గోట్ గ్రామంలో పంచాయతీ ఎన్నికల హోరాహోరీ పోటీ వేడెక్కుతోంది. గ్రామ సర్పంచ్ పదవికి దాడివే గణేష్ ఆదివారం నామినేషన్ వేయడంతో గ్రామ రాజకీయాలు కొత్త మలుపు తిసుకున్నాయి. గ్రామ ప్రజలు, అభిమానులు భారీగా హాజరై గణేష్‌కు మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రోండ్ల గోవర్ధన్,జిల్లా యువ నాయకుడు ఉమ్మాజి నరేష్,ఇతర స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొని అభ్యర్థికి శుభాకాంక్షలు తెలిపారు.గ్రామ అభివృద్ధి, తాగునీరు, రహదారులు, వెలుగులు, యువత సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని దాడివే గణేష్ ఈ సందర్భంగా తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ప్రజల ప్రేమాభిమానాలు, ఆశీస్సులే తనకు ప్రధాన బలం అని అభ్యర్థి పేర్కొన్నారు.చిన్న వాల్గోట్‌లో ఈ నామినేషన్‌తో ఎన్నికల ప్రచారం వేగం పెరిగింది. వర్గపోరాటాలు, మద్దతు గణాంకాలు, గ్రామ గుత్తాధిపత్యం అందరూ కలిసి ఇక్కడ పోటీ ఆసక్తికరంగా మారినట్లు కనిపిస్తోంది.

# నకిలీ బంగారం కేసులో నలుగురు అరెస్ట్

**రూ. 5లక్షల నగదు . . 960 గ్రాముల నకిలీ బంగారం, రెండు సెల్ ఫోన్ల స్వాధీనం**

**. వివరాలు వెల్లడించిన ఏసీపీ రాజావెంకట్ రెడ్డి**

నిజామాబాద్ నవంబర్ 30 : నిజామాబాద్ నగరంలో
ఐదోటౌన్ పరిధిలో నకిలీ బంగారం పేరుతో మోసం చేసి చోరీ చేసిన నలుగురిని అరెస్ట్ చేసినట్లు నిజామాబాద్ ఏసీపీ రాజావెంకట్ రెడ్డి తెలిపారు. నగరంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ వివరాలను వెల్లడించారు. ఐదో టౌన్ పరిధిలోని సీతారాం నగర్ కాలనీకి చెందిన మోరా అనిత ఈనెల 29న తన ఇంట్లో ఎవరో గుర్తు తెలియని నలుగురు వ్యక్తులు వచ్చి బంగారం అమ్మే నెపం తో వచ్చి ఐదు లక్షల డబ్బు ను దొంగిలించారు అని ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. నిజామాబాద్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ అఫ్ పోలీస్ ఎల్.రాజా వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో రెండు టీం లుగా ఏర్పడి నార్త్ రూరల్ సిఐ బి.శ్రీనివాస్, ఐదో టౌన్ ఎస్ఐ ఎం. గంగాధర్ , సిబ్బంది కేసును వివిధ కోణాలలో పరిశోధించారు. దర్యాప్తులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు జిల్లాకు చెందిన తురుక శివయ్య, తన్నీరు అంజమ్మ, తన్నీరు అంకమ్మ, తన్నీరు గంగారాజు ముఠాగా ఏర్పడ్డారు. నకిలీ బంగారాన్ని తీసుకుని వచ్చి నగరంలోని శివాజీ నగర్ కాలనీలో ఇల్లు అద్దెకు తీసుకున్నారు. నకిలీ బంగారం అమ్మే క్రమంలో సీతారాం నగర్ కు చెందిన మోరా అనిత ను పాల కేంద్రం వద్ద పాలు కొనుగోలు చేస్తూ పలుమార్లు సంప్రదించారు. తమ వద్ద 350గ్రాముల బంగారం బిస్కెట్ ఉందని, అది బయట అమ్మితే రూ. 30లక్షల వరకు వస్తుందని నమ్మించారు. కానీ మీకు రూ. 10లక్షలకే ఇస్తామని అన్నారు. దానికి అనిత సమ్మతించి తమ వద్ద రూ. 5లక్షలు మాత్రమే ఉన్నాయని తెలిపింది. అందుకు సరేనని అంగీకరించి రూ. 5లక్షలు తీసుకుని నకిలీ బంగారం బిస్కెట్ ఇచ్చి అక్కడి నుంచి జారుకున్నారు. తర్వాత ఫిర్యాదుకి అనుమానం వచ్చి బంగారాన్ని పరీక్షించుకోగా అది నకిలీ అని తేలడంతో పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అన్ని కోణాలలో విచారించగా నిందితులు డిచ్ పల్లి రైల్వే స్టేషన్ వద్ద ఉన్నారనే పక్కా సమాచారంతో వెల్లి తనిఖీ చేయగా అక్కడ పోలీసు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 5లక్షల నగదు, 960గ్రాముల నకిలీ బంగారం, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. నిందితులను పట్టుకున్న పోలీసు సిబ్బందిని నిజామాబాద్ ఏసీపీ ఎల్.రాజా వెంకట్ రెడ్డి అభినందిచారు.



# పంచాయతీ ఎన్నికల వేళ తనిఖీలు కఠినం



**నిజామాబాద్ రూరల్: నవంబర్, 30 (ప్రజా జ్యోతి)**
సిరికొండ మండలంలో పంచాయతీ ఎన్నికల సందర్భంలో నిఘా చర్యలు మరింత వేగం పుంజుకున్నాయి. డిటి గంగాధర్ ఆధ్వర్యంలో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం ఆదివారం మండలవ్యాప్తంగా వాహనాలను తనిఖీ చేస్తూ ఎన్నికల నిబంధనలు ఎవరూ ఉల్లంఘించకుండా కఠిన చర్యలు చేపట్టింది. ఈ తనిఖీ కార్యక్రమంలో ఐకెపి సీసీ సత్యానంద్,కానిస్టేబుల్ సిబ్బంది,బృందంగా పాల్గొని ప్రతి వాహనాన్ని పరిశీలించారు. అనధికార రవాణా, డబ్బులు, మద్యం, ప్రలోభాలకు సంబంధించిన వస్తువుల కదలికలను అడ్డుకునేందుకు ప్రత్యేక పహారా కొనసాగుతోంది. ప్రజలు నిబంధనలు పాటిస్తూ శాంతియుతంగా ఎన్నికల ప్రక్రియలో పాల్గొనాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## జైతాపూర్‌లో ఘనంగా బోనాల పండుగ



**బోధన్ నవంబర్ 30 (ప్రజాజ్యోతి)**
ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామంలో ఆదివారం బోనాల మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఐదేళ్ల ఎల్లమ్మ మందిరం వార్షికోత్సవం, మహాలక్ష్మి అమ్మవారి మందిరం తొలి వార్షికోత్సవం సందర్భంగా బోనాల పండుగను గ్రామస్తులు శోభాయమానంగా జరిపారు.
తెల్లవారుజాము నుంచే గ్రామంలోని పోచమ్మ, ముత్యాలమ్మ, పెద్దమ్మ, ఎల్లమ్మ, మహాలక్ష్మి దేవతలకు మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. డప్పుల వాయిద్యాలు, కోలాహల మధ్య మహిళలు బోనాలతో ఊరేగింపుగా బయలుదేరి గ్రామ దేవతలను దర్శించుకున్నారు.
భక్తుల మొక్కుల మేరకు జంతుబలి వంటి కార్యక్రమాలు కూడా నిర్వహించారు. ఈ వేడుకల్లో గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగను విజ్రంభంగా జరిపారు.

# ఘనంగా సంతాన నాగమ్మ ఆలయ వార్షికోత్సవం.

**బోధన్ నవంబర్ 30(ప్రజాజ్యోతి)**
బోధన్ పట్టణంలోని ఏకచక్ర నగర్ కాలనీలో సంతాన నాగమ్మ ఆలయ 16వ వార్షికోత్సవాన్ని ఆదివారం భక్తి శ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించామని ఆలయ నిర్వాహకులు అశోక్ రెడ్డి తెలిపారు. ఆలయానికి భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతి సంవత్సరం ఆలయ వార్షికోత్సవాన్ని భక్తి భావంతో నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రవి, నారాయణ, గంగాధర్, సాయిరెడ్డి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.